క్లుప్తంగా

రేపు దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం



కరప: స్థానిక హైస్కూల్ సెంటర్ వద్ద దుర్గాదేవి ఆలయం 37వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. **గ్రామంలో పాడిపంటలు** వృద్ధిచెంది, ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు భక్తుల విరాళాలతో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు వారు తెలిపారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. హైస్కూలు ఆవరణలో మహాన్నదానాన్ని ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

శాంతి ప్రార్థన పండగలు ప్రారంభం

కాకినాడ సిటీ: అంతర్జాతీయ సువార్తికుడు డాక్టర్ పాల్ దినకరన్ కాకినాడ రావడం గర్వ కారణమని సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర్లు తెలిపారు. కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్‌లో లూక్ మెమోరియల్ పీస్ టెంపుల్ బిషప్ ఏల్చూరి విద్యాసాగర్ ఆధ్వర్యంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు శాంతి ప్రార్థన పండగలు జరుగనున్నాయి. దినకరన్‌కు అన్ని విధాలా సహకరిస్తామన్నారు. విద్యాసాగర్ మాట్లాడుతూ దేశంలో శాంతి నిమిత్తం ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మిషన్ టు ది నేషన్ డైరెక్టర్ బిషప్ ఏల్చూరి పాపారావు, బిషప్ ఏల్చూరు జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియాపై అవగాహన

కాకినాడ రూరల్: మండలం రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ చిన్నారుల్లో ఈ వ్యాధి అధికంగా ఉందని, మేనరిక వివాహాల వల్ల, వ్యాధిగ్రస్తులను వివాహం చేసుకోవడం వల్ల ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుందన్నారు. ఈ వ్యాధిగ్రస్తులకు 15 రోజులకు ఒకసారి రక్త మార్పిడి చేయాల్సిందేనని, సకాలంలో రక్తం ఎక్కించకపోతే ప్రాణం పోతుందన్నారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రవిశంకర్ పట్నాయక్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నరమేధానికి ప్రతీకారం తీర్చుకున్నాం



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బోట్‌క్లబ్: పహల్గామ్‌లో ఉగ్రవాదుల జరిపిన నరమేధానికి ప్రతీకారంగా భారత సాయిధ బలగాలు ప్రతీకారం తీర్చుకున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వర్రావు అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో గురువారం స్థానిక సర్పవరం జంక్షన్ నుంచి నాగమల్లితోట జంక్షన్ వరకూ సాయిధ బలగాలకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైడా కృష్ణమోహన్, వేటుకూరి సూర్యనారాయణరాజు, పైడా రవీంద్ర, తుమ్మలపల్లి నారాయణరావు, గోడి వెంకట్, కవికొండల భీమశంకర్ పాల్గొన్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

ఏ గమ్యానికీ పయనం!



సర్పవరం వద్ద ఇలా..



ఏపీఎస్‌పీ సమీపంలో..



జీజీహెచ్ వద్ద..



సాలిపేట రోడ్‌లో ఒకే బైక్‌పై ఆరుగురి ప్రయాణం

- నడిరోడ్లపై అనాలోచిత ప్రయాణాలు
- కోరి కొనితెచ్చుకుంటున్న ప్రమాదాలు
- పర్యవసానాలను గుర్తించని వైనం

కాకినాడ క్రైం: ద్విచక్రవాహనంపై ఒకరు అనుకూలం, ఇద్దరు అంగీకారం, ముగ్గురు ప్రమాదకరం.. జరుగుతున్న ప్రమాదాల నుంచి చట్టం వరకు ఇవే చెబుతున్నాయి. అలాంటిది ఓ ద్విచక్రవాహనంపై నలుగురు, ఐదురుగు, ఏకంగా ఆరుగురు ఎక్కి ప్రయాణిస్తే ఆ నిర్లక్ష్యాన్ని ఏమనాలి. అలాంటి మనుషులకు ఏమని చెప్పాలి. సరిగ్గా ఇలాంటి ప్రమాదకర విన్యాసాలే నగరంలో తరచుగా దర్శనమిస్తున్నాయి. అదీ బాధ్యతగా వ్యవహరించాల్సిన కుటుంబ జీవితాలు గడిపే వ్యక్తులే ఇటువంటి ప్రమాదాలను సకుటుంబ సపరివార సమేతంగా ఆహ్వానిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నిర్వాకంతో ఏ చిన్న ప్రమాదం చోటు చేసుకున్నా ఇంటిల్లిపాదీ బలవుతున్నారు.

ఎందుకిలా...

అవగాహన లేమితో ఇలా మితిమీరిన ప్రయాణాలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. ఏదో పొదుపు చేసేస్తున్నాం అనే భ్రమలో ఒకే వాహనంపై ఎక్కువ మంది ప్రయాణించడం ప్రమాదాన్ని కోరుండి ఆహ్వానించడమే. ఇలాంటి ప్రయాణాలతో మిగిలే మొత్తం కంటే ఏ మాత్రం తేడా జరిగినా ఆసుపత్రులకు ఖర్చయ్యేది అంతకు కొన్ని వందల రెట్లు, అప్పటికీ ప్రాణం నిలబడుతుందనే నమ్మకం లేదు. ఆటోలు, బస్సులలో కంటే ద్విచక్రవాహనంపై వెళ్లిపోతే మూకుమ్మడిగా గమ్యానికి త్వరగా చేరుకోవచ్చన్న అనాలోచిత నిర్ణయం ఇలా మితిమీరిన సంఖ్యలో ప్రమాదకర ప్రయాణాలు చేసే మొండి ధైర్యాన్ని ఇస్తున్నాయి. కుటుంబాలతో పాటు యువత ఇటువంటి పెడ ధోరణిని అవలంబిస్తూ రోడ్లను ప్రమాదాలకు నిలయాలుగా మార్చేస్తున్నాయి. ఈ ప్రయాణం ఎటుకో అన్న ప్రశ్న తలెత్తేలా చేస్తున్నాయి.

ప్రమాదం జరిగితే పైసా రాదు

ఇలా మితిమీరిన సంఖ్యలో ఒకే వాహనంపై ప్రయాణాలు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. ఈ ప్రయాణం ఎంతటి ప్రమాదకరమైనదైనా, పర్యవసానాలు ఏవైనా, ప్రాణాలు ఎన్ని పోయినా ఒక్క రూపాయి కూడా బీమా వర్తించదు. కాబట్టి ద్విచక్రవాహనాలపై ఇద్దరిని మించి చేసే ప్రయాణాలు ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.

ఇవీ సమస్యలు

బైక్ బరువు పెరుగుతుంది. బ్రేకింగ్ డిస్టెన్స్ పెరిగి వాహనం బ్రేక్ వేసిన వెంటనే ఆగదు. బ్యాలెన్సింగ్ సమస్య ఏర్పడుతుంది. గుంతలు, మలుపులు, స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనం అదుపుతప్పి పడిపోయే ప్రమాదం ఉంటుంది. తక్కువ స్థిరత్వం ఉండడం వల్ల సడన్ బ్రేకులు వేసే వేళ వాహనం జారిపోయే ప్రమాదం ఉంది. ఎక్కువ మంది ఒకే వాహనంపై ప్రయాణిస్తే ముందు, వెనక ఉన్న వారి సౌలభ్యం కోసం హెల్మెట్ ధరించే అవకాశం లేకపోవడం, మైలేజీ, వాహన సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం, పారుగు వాహనచోదకులు, నడిచి వేళ్లేవారికి ప్రమాదం.

వాహనంపై ఐదుగురు.. సీఐ క్లాస్



గత నెల 21వ తేదీన కాకినాడ–సామర్లకోట రోడ్డుపై ద్విచక్రవాహనంపై వస్తున్న ఐదుగురిని అక్కడి సీఐ కృష్ణభగవాన్ ఆపి ప్రమాదకర ప్రయాణంపై కౌన్సెలింగ్ ఇచ్చారు. ముగ్గురు మహిళలను తన వాహనంలో ఎక్కించుకుని మిగిలిన ఇద్దరినీ వాహనంపై వెంట రమ్మని చెప్పి సామర్లకోట బస్సు కాంప్లెక్స్‌లో వారిని దించి బస్సు ఎక్కించారు.

తమకూ.. తోటివారికీ ముప్పే



ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణిస్తేనే కఠిన చర్యలు ఉంటాయి. అటువంటిది, నలుగురు, ఐదుగురు, ఆరుగురు ప్రయాణించడం అంటే దారుణం. ఇటువంటి వారి వల్ల తమతో పాటు తోటి ప్రయాణికులకీ ముప్పే. ప్రయాణిస్తున్న వారిలో ఒక్కరికీ ట్రాఫిక్ నిబంధనలపై విలువ లేనట్లే. ఈ విషయాన్ని ఉద్దేశపూర్వక తప్పిదంగానే పరిగణిస్తాం. ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్‌లతో అటువంటి వారిని గుర్తిస్తాం. చట్టప్రకారం జరిమానా విధించి, వాహనం సీజ్ చేస్తాం. లైసెన్సు రద్దుకు సిఫార్సు చేసే అవకాశమూ చట్టంలో ఉంది. ఇలా మితిమీరిన సంఖ్యలో ఒకే ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసి ప్రమాదాలకు కారణమైతే జైలు శిక్షకూ అవకాశం ఉంది.

దేవరాజ్ మనీష్ పాటిల్,
అదనపు ఎస్పీ, కాకినాడ

18న సామూహిక ఉపనయనాలు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న స్థానిక ఇంద్రపాలెంలోని గోశాలలో సామూహిక ఉపనయనాలు నిర్వహిస్తున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు పసుమర్తి సత్యనారాయణ మూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపనయనం చేసుకునేవారు వారి వివరాలు 90592 30598 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. హిందూ సాంప్రదాయ పరిరక్షణలో భాగంగా ఇటువంటి హైందవ ధార్మిక కార్యక్రమాలు మిత్రులు, ధార్మిక వేత్తల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

బోట్‌క్లబ్: విద్యుత్ స్తంభాలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు నగరంలో శుక్రవారం ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకూ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆశాఖ ఈఈ ఎస్.ఉదయభాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసింహరోడ్డు, శివాలయం వీధి, విష్ణాలయం వీధి, వేంకటేశ్వరస్వామి గుడివీధి, తారకరామనగర్, కొవ్వూరు రోడ్డు, సుందర్‌నగర్, పప్పులమిల్లు ఏరియా, రిక్షాలపేట, పరదేశమ్మపేట, ప్రసాదరావునగర్, సత్యదేవినగర్, జె.రామారావుపేట, మర్కెట్‌వీధి, యేసువారివీధి, చర్చిస్క్వేర్ సెంటర్, పురంవారివీధి, గుడిమెట్లవారివీధి ప్రాంతాల్లో విద్యు త్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మెట్ల పైనుంచి జారిపడి వ్యక్తి మృతి

కరప: ఇంటివద్ద మెట్ల పైనుంచి జారిపడి ఒకవ్యక్తి మృతి చెందిన ఘటన మండలం వేళంగిలో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు వేళంగికి చెందిన అడపా రుద్రయ్యను వరసకు తన మరదలైన పన్నీరు భార్గవి టీ తీసుకునేందుకు పిలిచింది. ఇంటిలో నుంచి వచ్చే క్రమంలో రుద్రయ్య గుమ్మం మెట్లపై నుంచి జారి కింద పడి స్పృహ కోల్పోయాడు. వెంటనే అతని భార్య కృష్ణవేణి, భార్గవి అతనిని కాకినాడ జీజీహెచ్‌కు తీసుకువెళ్లారు. వైద్యులు రుద్రయ్యను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు ధ్రువీకరించారు. కృష్ణవేణి ఫిర్యాదుతో ఎస్సై టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కల్యాణం.. కమనీయం



ప్రత్యేక అలంకరణలో రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణ స్వామివారు



గరుడ వాహన సేవలో స్వామి వారు

- వైభవంగా సర్పవరం భావనారాయణుని కల్యాణం

కాకినాడ రూరల్: సర్పవరంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి వార్షిక దివ్య కల్యాణం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. కల్యాణోత్సవంలో భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు, సాయంత్రం గరుడ వాహనం సేవ నిర్వహించారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవం అనంతరం రాజ్యలక్ష్మి అమ్మవారితో భావనారాయణ స్వామి వారి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దేవదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించారు.

ఘనంగా వేణుగోపాలస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న ఈఓ అపర్ణ, కిరణ్‌కుమార్ దంపతులు

కరప: మండలం పెనుగుదురు విష్ణాలయంలో గురువారం రాత్రి రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దివ్య కల్యాణం ఘనంగా నిర్వహించారు. యేటా వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున కల్యాణం జరిపడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ ప్రధాన అర్చకుడు గోవర్ధన్ పూజాదికాలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎ.అపర్ణ, కిరణ్‌కుమార్ దంపతులతో అర్చకుడు సూర్యనారాయణ కల్యాణాన్ని నిర్వహించారు. గ్రామంలోని భక్తులు తరలివచ్చి స్వామివారి వార్షిక కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎమ్మెల్యే సమక్షంలో లారీ యూనియన్ వివాదం

కాకినాడ క్రైం: స్థానిక లారీ యూనియన్ సభ్యుల మధ్య నెలకొన్న వివాదం సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఎదుట బాహాబాహీకి కారణమైంది. బుధవారం రాత్రి వనమాడి ఇంటి వద్ద జరిగిన ఈ సంఘటన చర్చనీయాంశమైంది. కొద్ది రోజులుగా లారీ యూనియన్ సభ్యుల నియామక అంశంపై వివాదం జరుగుతోంది. గత వారంలో వార్ఫ్ రోడ్‌లో ఉన్న యూనియన్ కార్యాలయం వద్ద ఈ విషయంపై జరిగిన వాదులాట తోపులాటకు దారి తీసింది. ఈ పంచాయతీ ఎమ్మెల్యే వద్దకు చేరడంతో ఆయన ఎదుటే ఇరు వర్గాలు బాహాబాహీకి దిగాయి. పోలీసుల రంగప్రవేశంతో ఇరువర్గాలు వెనక్కు తగ్గాయి. ఒకరినొకరు వేళ్లు చూపించుకొని హెచ్చరించుకున్న ఈ వివాదం తాత్కాలికంగా సర్దుమణిగింది. ఎంఎల్ఏ ఇరు వర్గాలతో మాట్లాడుతున్నారు.

కాకినాడ రూరల్ మండల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎంపీడీఓ	పసుపులేటి సతీష్	98481 83847		
ఎంపీపీ	బందిలి వీరీష	88977 14834		
గ్రామం	**ప్రత్యేక అధికారి/సర్పంచ్**		**కార్యదర్శి**	
రమణయ్యపేట	కేఎస్ వరప్రసాద్	91544 09525	జె.నరసింహరావు	98483 33678
వాకలపూడి	కేఎస్ వరప్రసాద్	91544 09525	పి.పాండురంగారావు	98857 63592
వలసపాకల	జి.శ్రీనివాసరావు		ఆర్ఎస్ఎన్ మూర్తి	94404 11936
ఇంద్రపాలెం	ఎంఎస్ఆర్ ఆంజనేయులు	94921 60499	ఎం.శివప్రసాద్	98497 48720
చీడిగ	పసుపులేటి సతీష్	98481 83847	బి.గోవిందరాజులు	99599 94646
తూరంగి	జి.శ్రీనివాసరావు	77022 99660	జేవీ రమణమ్మ	99516 72981
గంగనాపల్లి	గీసాల మహాలక్ష్మి	91606 99909	కర్రి శ్రీనివాసరావు	99495 63418
కొవ్వాడ	కోటిపల్లి ఉమ	99660 97456	జి.చిరంజీవి	99127 77608
కొవ్వూరు	పిల్లి చక్రరావు	98483 98161	ముత్యాల వరలక్ష్మి	98496 52455
నేమాం	రామదేవు సూర్యప్రకాశరావు	97053 89099	ఎల్‌వీఎల్ దేవి	99086 74433
పండూరు	వలవల అమ్మాజీ	98487 54599	ఎం.రామమోహన్‌చౌదరి	93918 30892
పి.వెంకటాపురం	పెంకే లక్ష్మి	99089 09820	ఎండీ స్వస్థల షరీఫ్	89770 61120
పెనుమర్తి	పెంకే ఆనందకుమార్	78935 76090	చిక్కాల వెంకటరమణ	79931 12114
రేపూరు	నక్కా వీరన్న	99482 91614	కె.విజయ ఝాన్సీ	83175 22877
సర్పవరం	శీలం నాగేశ్వరరావు	98487 43953	పి.శ్రీనివాస్	98666 89968
సూర్యరావుపేట	సూరాడ చిన్నీ	99126 71919	ఎల్‌వీఎల్ దేవి	63035 74042
తమ్మవరం	గొల్లపల్లి రామస్వామి	98499 98334	బి.రాజేంద్రకుమార్	80088 15021
తిమ్మాపురం	బీవీవీ సత్యనారాయణ	98484 43334	ఎస్.నాగఫణిబాబు	99086 74433

అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభాలు

కరప: ఎమ్మెల్యే పంతం నానాజీ గురువారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. వలసపాకలలో రూ.27 లక్షలతో నిర్మించిన తాగునీటి ట్యాంకు, పైప్‌లైన్లను ప్రారంభించారు. అలాగే కరప పీహెచ్‌సీ ఆవరణలో రూ.34 లక్షలతో నిర్మించిన సెంట్రల్ ల్యాబ్ భవనానికి శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో రెడ్‌క్రాస్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 37 పవర్ టిల్లర్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వలసపాకల సర్పంచ్ వాసంశెట్టి రామారావు, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు, తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ, ఎంపీడీఓ ఎం.అనుపమ, ఏఓ బీఎల్ నరసింహం పాల్గొన్నారు.

హెన్రీ డ్యూనాంట్‌కు ఘన నివాళులు



రెడ్‌క్రాస్ కార్యదర్శి శివకుమార్‌ను సత్కరిస్తున్న శరవణ్‌క్లబ్ సభ్యులు

బాలాజీచెరువు: రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ జయంతి వేడుకలు రెడ్‌క్రాస్ బ్యాంక్‌లో గురువారం అలయన్స్‌క్లబ్ కాకినాడ శరవణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ల రత్నారావు హెన్రీ డ్యూనాంట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా సేవా భావాన్ని ప్రేరేపించే మహానుభావునికి అలయన్స్ క్లబ్ సభ్యుల తరపున జయంతి నిర్వహించడం సంతోషమని, ఆయన జీవితకథ ప్రతి ఒక్కరినీ మానవ సేవ వైపు ప్రేరేపించేదేనని అన్నారు. ఒక వ్యక్తి శ్రద్ధ ప్రపంచవ్యాప్తంగా మార్పుని తీసుకురాగలదని నిరూపించిన వ్యక్తి హెన్రీ డ్యూనాంట్ అన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ కార్యదర్శి శివకుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సదానాని, డి.శ్రీనివాసరావు, రవిశంకర్ పట్నాయక్ పాల్గొన్నారు.

అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో..

కాకినాడ రూరల్: రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ నోబుల్ పురస్కార గ్రహీత, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీ డూన్ హంట్ జయంతిని రెడ్ క్రాస్ దినోత్సవంగా ఏటా మే 8న నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు బాధితులను ఆదుకునేందుకు ఆసరాగా నిలవడం కోసం రెడ్‌క్రాస్ సొసైటీ ఏర్పడిందని వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, రవిశంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

12న బహిరంగ వేలం

సామర్లకోట: స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలోని మామిడి చెట్ల ఫలసాయం అనుభవించడానికి ఈ నెల 12వ తేదీ ఉదయం 11 గంటలకు ఈటీసీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ఈటీసీ ప్రిన్సిపాల్ జి. రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుంచి జూలై 12 వరకు నెల రోజుల పాటు చెట్ల నుంచి వచ్చే ఫలసాయం తీసుకుపోవలసి ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రూ. ఐదు వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

కల్నల్ ఖురేషీకి వందనం



సైకత శిల్పం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, డప్పు వాయిద్యాలతో జయహో ఆపరేషన్ సిందూర్ అంటున్న సందర్శకులు

కాకినాడ రూరల్: పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి, పాకిస్తాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాల దాడి చేసి భారీగా ఉగ్రవాదులను మట్టుబెట్టిన మట్టుబెట్టిన భారత రక్షణ దళాల ఘనతను ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలు సైకత కళా రూపంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత పిల్లి గోవిందరాజు, యంగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు వాకాడ చిన్ని ఆపరేషన్ సిందూర్‌కు నేతృత్వం వహించిన కల్నల్ సోఫియా ఖురేషీ సైకత శిల్పాన్ని గురువారం ఉదయం 5 గంటల నుంచి రూపొందించి, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. బీచ్‌కు వచ్చిన సందర్శకులు ఈ సైకత శిల్పాన్ని సందర్శించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు యోగి, హనుమాన్ సేవాదళ్ గణేష్, సభ్యులు కుమారి, సంధ్య, వింధ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


తూనికలు, కొలతలపై అవగాహన సదస్సులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జాయింట్ కంట్రోలర్ సుధాకర్

బోట్‌క్లబ్: వరల్డ్ లీగల్ మెట్రాలజీ వారోత్సవాల్లో భాగంగా వినియోగదారులకు తూనికలు, కొలతలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జాయింట్ కంట్రోలర్ సుధాకర్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని రైతు బజార్‌లో గురువారం వారోత్సవాలు సందర్భంగా వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ నెల 20 తేదీ వరకూ నగరంలోని పలు ప్రాంతాల్లో తూనికలు, కొలతల్లో జరిగే మోసాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. వినియోగదారుల రక్షణ సమాఖ్య జాయింట్ సెక్రటరీ కొమ్మూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంబంధిత అధికారులు వినియోగదారులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారన్నారు. ఈ మేరకు అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తూనికలు కొలతల శాఖ అధికారులు సలీం, సరోజిని, మోహన్, రైతు బజార్ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనండి సారూ..



వీకే రాయపురంలో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

సామర్లకోట: మండల పరిధిలో కొందరు రైతులు ధాన్యం కోతలు చేయలేదు. వర్షాలు తగ్గడంతో కోతలు ప్రారంభించగా దిగుబడి తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి 55 నుంచి 60 బస్తాల దిగుబడి రావలసి ఉండగా 40 బస్తాలకు మించి రాలేదని వీకే రాయపురం రైతులు ఇంటి రమేష్, వెలమర్తి బుల్లిరాజు, శ్రీనివాసు, తలారి దొరబాబు తెలిపారు. ఎకరానికి రూ.35 వేల నుంచి రూ.40 వేలు పెట్టుబడి పెట్టామని, కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకువచ్చి ఆరబెట్టడానికి ఎకరానికి అదనంగా మరో రూ.4 వేలు ఖర్చయ్యిందని తెలిపారు. ఇంత కష్టపడి ధాన్యాన్ని సిద్ధం చేసినా కొనేవారు లేక బయటి వ్యక్తులకు అమ్మాల్సి వస్తోందని వారు వాపోయారు. దీని వల్ల బస్తాకు రూ.200 వరకు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారులను నమ్మవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని ప్రకటిస్తున్న అధికారులు రైతుల వద్దకే వచ్చి కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



మాండవ్య నారాయణ ఆలయంలోని మహాలక్ష్మి అమ్మవారు

సామర్లకోట: స్థానిక గోదావరి నదీ తీరంలో వేంచేసి ఉన్న మాండవ్యనారాయణస్వామి ఆలయంలోని మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఏకాదశి అమ్మవారి ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలోని శ్రీ, భూ సమేత మాండవ్య నారాయణ స్వామికి పంచామృతాభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గరుడ వాహనంపై ఊరేగించారు. ఆలయం నుంచి కాలిబాట వంతెన మీదుగా స్టేషన్ సెంటర్, గోలివారి వీధి, గాంధీచౌక్, చిన్న వీధి, పెద్దవీధి, యార్లగడ్డవారి వీధి, నీలమ్మచెరువు, మఠంసెంటర్, అయోధ్యరామపురం, కొత్తూరు మీదుగా గ్రామోత్సవం ఆలయానికి చేరింది. తమ ఇళ్ల వద్దకు వచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.